# ఆదాయం - అభివృద్ధి సమస్యలు

★ **జాతీయ జలవిద్యుత్ కార్పొరేషన్ 2005లో పునరావాస విధానాన్ని ప్రకటించింది.**

★ **గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ పునరావాస విధానాన్ని 2004లో ప్రకటించింది.**

★ **ప్రాంతీయ సమానాభివృద్ధి లక్ష్యాలు: అవస్థాపన కల్పన, జన నాణ్యత వృద్ధి, ఆదాయ, ఉపాధి కల్పన**

★ **భారత్‌లో మొదటి భూసేకరణ శాసనాన్ని బ్రిటిష్ పాలన కాలంలో (1824) చేశారు.**

★ **ఎన్‌టీపీసీ (1993), కోల్ ఇండియా (1994) సంస్థలు ప్రత్యేక పునరావాసం, పునర్ ఉపాధి కల్పనా విభాగాలను ఏర్పాటు చేశాయి.**

★ **జీవో 123కి సవరణ జీవో అయిన 214 ను ప్రభుత్వం 2015 నవంబరు 28న జారీ చేసింది.**

★ **తెలంగాణ ప్రభుత్వం భూసేకరణ విధానానికి జీవో- 123 ను 2015 జులై 30 జారీ చేసింది.**

**1.** కిందివాటిలో వాస్తవం ఏది?

1) కనీస కృషి - లెబాన్‌స్టెయిన్

2) ఆధారిత సిద్ధాంతం - హన్స్‌సింగర్, ప్రేబిష్

3) కేంద్ర- ఉపరితల వైవిధ్య సిద్ధాంతం- సమీర్- అమీన్

ఎ) 1, 2 బి) 2, 3 సి) 1, 3 డి) 1, 2, 3

**2.** కిందివాటిలో ఆర్థికాభివృద్ధికి నిరోధకాలు ఏవి?

1) పేదరిక విషవలయాలు 2) వ్యవసాయ ఆధారిత

3) సహజవనరుల కొరత 4) అల్పమూలధన సంచయనం

ఎ) 1, 2 మాత్రమే బి) 2, 3, 4 మాత్రమే సి) 1, 2, 3, 4 డి) 3, 4 మాత్రమే

**3.** కిందివాటిలో జాతీయాదాయానికి సంబంధించి సరైన భావన ఏది?

1) $\text{వాస్తవిక జాతీయాదాయం} = \dfrac{\text{నామమాత్రపు జాతీయాదాయం}}{\text{ప్రస్తుత ధరల సూచీ}} \times 100$

2) $\text{జాతీయాదాయ వృద్ధిరేటు} = \dfrac{\text{ప్రస్తుత జాతీయ ఆదాయం} - \text{గత ఏడాది జాతీయ ఆదాయం}}{\text{గత ఏడాది జాతీయాదాయం}} \times 100$

ఎ) 1 బి) 2 సి) 1, 2 డి) ఏదీకాదు

**4.** కిందివాటిలో సరికాని భావన ఏది?

1) తలసరి ఆదాయ వృద్ధిరేటు = జాతీయాదాయ వృద్ధిరేటు − జనాభా వృద్ధిరేటు

2) జనాభా వృద్ధిరేటు = తలసరి ఆదాయ వృద్ధిరేటు + జనాభా వృద్ధిరేటు

3) జనాభా వృద్ధిరేటు = జాతీయాదాయ వృద్ధిరేటు − తలసరి ఆదాయ వృద్ధిరేటు

4) జాతీయాదాయ వృద్ధిరేటు = తలసరి ఆదాయ వృద్ధిరేటు + జనాభా వృద్ధిరేటు

ఎ) 1, 2, 3 బి) 2, 3, 4 సి) 1, 3, 4 డి) 2 మాత్రమే

**5.** కిందివాటిలో కనీస అవసరాల సూచిక కానిదేది?

1) ఆయుః ప్రమాణ సూచీ 2) పక్కా గృహవసతి సూచీ

3) రక్షిత నీటి లభ్యత సూచీ 4) తలసరి మాంసం లభ్యత సూచీ

ఎ) 1, 2, 3 బి) 2, 3, 4 సి) 4 మాత్రమే డి) 1, 4

**6.** కిందివాటిలో వాస్తవిక భావన ఏది?

1) ఉత్పత్తి మదింపు పద్ధతిని విలువ కూర్పు లేదా ఉత్పత్తి నికర పద్ధతి అంటారు

2) విలువ కూర్పు పద్ధతి, స్థూల, ముడిపదార్థాల విలువల తేడాను తెలుపుతుంది

ఎ) 1 బి) 2 సి) 1, 2 డి) ఏదీకాదు

**7.** కారకాల చెల్లింపు పద్ధతిని ఏవిధంగా పిలుస్తారు?

1) ఆదాయ మదింపు 2) వాటా పంపిణీ

ఎ) 1 బి) 2 సి) 1, 2 డి) ఏదీకాదు

**8.** పరోక్ష పన్నులు, సబ్సిడీల మధ్య వ్యత్యాసం దేనికి సమానం?

ఎ) నికర పరోక్ష పన్నులు బి) నికర సబ్సిడీలు సి) నికర ప్రత్యక్ష పన్నులు డి) నికర బదిలీలు

**9.** భూసేకరణ చట్టం - 2013 పై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) అధ్యక్షుడిగా ఎవరిని నియమించారు?

ఎ) రంగరాజన్ బి) అహ్లువాలియా

సి) అమర్త్యసేన్ డి) ఉర్జిత్ పటేల్

**10.** నికర పరోక్షపన్నుల ధనాత్మకతను కింది ఏ సమీకరణం తెలియజేస్తుంది?

ఎ) పరోక్ష పన్నులు - సబ్సిడీల కంటే ఎక్కువ బి) ప్రత్యక్ష పన్నులు - పరోక్ష పన్నుల కంటే ఎక్కువ

సి) పరోక్ష పన్నులు సబ్సిడీల కంటే తక్కువ డి) సబ్సిడీలు - పరోక్ష పన్నుల కంటే ఎక్కువ

**11.** తరుగుదలను ఏవిధంగా చెప్పవచ్చు?

ఎ) స్థిర మూలధన వినియోగ వ్యయం బి) చర మూలధన వినియోగ వ్యయం

సి) స్థూల మూలధన వినియోగ వ్యయం డి) నికర చర మూలధన వినియోగ వ్యయం

**12.** జాతీయాదాయ గణనలో మార్కెట్ ధరలు, ఉత్పత్తి కారకాల దృష్ట్యా ఉన్న భేదాన్ని తెలిపేది ఏది?

ఎ) పరోక్ష పన్నులు + సబ్సిడీలు బి) పరోక్ష పన్నులు – సబ్సిడీలు

సి) పరోక్ష పన్నులు × సబ్సిడీలు డి) పరోక్ష పన్నులు ÷ సబ్సిడీలు

**13.** ప్రస్తుత సంవత్సరం ధరల ఆధారంగా లెక్కించిన ఆదాయాన్ని తెలిపేదేది?

1) నామమాత్రపు ఆదాయం 2) ప్రస్తుత ధరల్లో ఆదాయం

3) మార్కెట్ ధరల్లో ఆదాయం 4) వాస్తవ ధరల్లో ఆదాయం

ఎ) 1, 4 బి) 2, 3, 4 సి) 1, 2, 3 డి) 3, 4

**14.** స్థూల దేశీయోత్పత్తి, నికర విదేశీ కారక ఆదాయాల మొత్తం కిందివాటిలో దేనికి సమానం?

ఎ) స్థూల జాతీయాదాయం బి) నికర జాతీయాదాయం సి) స్థూల దేశీయాదాయం డి) నికర దేశీయాదాయం

**15.** స్థూల జాతీయోత్పత్తి, తరుగుదలల మధ్య తేడాను కింది ఏ భావన తెలియజేస్తుంది?

ఎ) నికర దేశీయోత్పత్తి బి) నికర జాతీయోత్పత్తి సి) స్థూల దేశీయోత్పతి డి) స్థిర, చర ఆదాయం

**16.** నికర దేశీయోత్పత్తి, తరుగుదలల కలయిక మొత్తం....

ఎ) నికర దేశీయాదాయం బి) స్థిర మూలధన వినియోగ వ్యయం

సి) స్థూల దేశీయోత్పత్తి డి) ఏదీకాదు

**17.** బదిలీ చెల్లింపులను ప్రతిబింబించే భావనలేవి?

1) శరణార్థి పరిహారం 2) వితంతు పింఛను 3) స్కాలర్‌షిప్‌లు 4) నిరుద్యోగ భృతి

ఎ) 1, 2 బి) 2, 3 సి) 1, 2, 3, 4 డి) 2, 3, 4

**18.** వ్యయార్హ ఆదాయాన్ని కిందివాటిలో దేని ద్వారా పొందవచ్చు?

ఎ) వ్యక్తి ఆదాయం – వ్యక్తి పన్నులు బి) వ్యక్తి ఆదాయం + వ్యక్తి పన్నులు

సి) వ్యక్తి ఆదాయం × వ్యక్తి పన్నులు డి) వ్యక్తి ఆదాయం ÷ వ్యక్తి పన్నులు

**19.** వ్యక్తి ఆదాయం, వ్యక్తి పన్నుల మధ్య తేడా?

ఎ) వ్యయార్థ పన్నులు బి) వ్యయార్థ ఆదాయం సి) వ్యయార్థ సబ్సిడీలు డి) ఏదీకాదు

**20.** జాతీయాదాయాన్ని జనాభాతో భాగిస్తే వచ్చేది?

ఎ) తలసరి ఆదాయం బి) తలసరి పొదుపు సి) తలసరి వినియోగం డి) తలసరి పెట్టుబడి

**21.** కిందివాటిలో ఏది వాస్తవం?

1) పట్టణ సామాజిక అభివృద్ధి పథకం - 1958

2) జాతీయ మురికివాడల అభివృద్ధి పథకం - 1996

ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే సి) 1 వాస్తవం, 2 కాదు డి) 1, 2

**22.** జాతీయ గృహ విధానం (NHP) అమలుకు బాధ్యత వహించే సంస్థ ఏది?

ఎ) NHB బి) HUDCO సి) RBI డి) SEBI

**23.** స్లమ్ క్లియరెన్స్ చట్టాన్ని ఏ సంవత్సరంలో చేశారు?

ఎ) 1958 బి) 1956 సి) 1988 డి) 1968

**24.** కిందివాటిలో మురికివాడలకు సంబంధించి వాస్తవాలు?

1) మురికివాడల అక్షరాస్యత - 77.7%

2) మురికివాడల పురుషుల అక్షరాస్యత - 83.7%

3) మురికివాడల స్త్రీల అక్షరాస్యత - 71.2%

ఎ) 1, 2, 3 బి) 2, 3 సి) 1, 3 డి) 2

**25.** వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజనను ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

ఎ) 2001 డిసెంబరు 2 బి) 2002 ఏప్రిల్ 1 సి) 2004 ఏప్రిల్ 1 డి) 2005 డిసెంబరు 5

**26.** జాతీయ గృహ ఆవాస విధానాన్ని ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

ఎ) 1988 బి) 1998 సి) 1996 డి) 1981

**27.** మురికివాడల జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం ఏది?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు సి) మహారాష్ట్ర డి) పశ్చిమ్ బంగ

**28.** కిందివాటిలో రాజీవ్ ఆవాస్ యోజన ప్రధాన లక్ష్యం ఏమిటి?

ఎ) పట్టణాలు లేని భారత్ బి) గ్రామాలు లేని భారత్

సి) మురికివాడలు లేని భారత్ డి) పైవన్నీ

**29.** వేగవంతమైన పట్టణ నీటి సరఫరా పథకం (AUWSS) కు సంబంధించి వాస్తవాలు ఏవి?

1) కేంద్రం 1994 మార్చిలో దీన్ని ప్రారంభించింది

2) తాగునీటి సరఫరా దీని ప్రధాన లక్ష్యం

3) దీన్ని JNURM లో విలీనం చేశారు

4) కేంద్రం, రాష్ట్రాలు 50 : 50 నిష్పత్తిలో నిధులు అందిస్తాయి

ఎ) 1, 2 బి) 2, 3 సి) 1, 2, 3, 4 డి) 3, 4

**30.** అభివృద్ధి ప్రేరిత నిర్వాసిత్వాన్ని పీటర్‌పిన్జ్ ఈ కింది ఏ విశాల నైతిక దృక్పథాల ఆధారంగా సమర్థించాడు?

1) ప్రజా ప్రయోజనం 2) సమానత 3) స్వీయ నిబద్ధత

ఎ) 1, 2 బి) 2, 3 సి) 1 డి) 1, 2, 3

**31.** మానవ మూలధనాన్ని గుణాత్మక స్థాయికి చేర్చి విద్యా, వైద్య రంగాల్లో పెట్టుబడులు పెంచాలని తెలిపింది ఎవరు?

1) లెవిస్ (1954) 2) రాగ్నర్ నర్క్స్ 3) రోమర్ (1986/90) 4) లూకాస్ (1988)

ఎ) 1, 2 బి) 2, 3 సి) 3, 4 డి) 1, 4

**32.** భూసేకరణకు మౌలిక సూత్రాలు ఏవి?

1) ప్రజా సంక్షేమం

2) ప్రైవేటు కంటే ప్రభుత్వ అవసరాలు గొప్పవి

3) ప్రభుత్వం కంటే ప్రైవేటు అవసరాలు గొప్పవి

ఎ) 1, 2 బి) 2, 3 సి) 1, 3 డి) 1

**33.** భారత్‌లో మొదటి భూసేకరణ శాసనం ఏది?

ఎ) 1 ఆఫ్ 1824 బెంగాల్ తీర్మానం బి) 1 ఆఫ్ 1850 కలకత్తా

సి) 1 ఆఫ్ 1824 కలకత్తా డి) 1 ఆఫ్ 1839 బొంబాయి

**34.** కింది ఏ సందర్భంలో పరోక్ష పన్నులు, సబ్సిడీల తేడా శూన్యంగా ఉంటుంది?

ఎ) మార్కెట్ ధరల్లో జాతీయాదాయం ఎక్కువగా ఉన్నప్పుడు

బి) ఉత్పత్తి కారకాల ధరల్లో జాతీయాదాయం ఎక్కువగా ఉన్నప్పుడు

సి) మార్కెట్ కారకాల ధరలు జాతీయాదాయాలు సమానంగా ఉన్నప్పుడు

డి) ఏదీకాదు

## జవాబులు

1-డి; 2-సి; 3-సి; 4-డి; 5-సి; 6-సి; 7-సి; 8-ఎ; 9-బి; 10-ఎ; 11-ఎ; 12-బి ; 13-సి; 14-ఎ; 15-బి; 16-సి; 17-సి; 18-ఎ; 19-బి; 20-ఎ; 21-డి; 22-బి; 23-బి; 24-ఎ; 25-ఎ; 26-బి; 27-సి; 28-సి; 29-సి; 30-డి; 31-సి; 32-ఎ; 33-ఎ; 34-సి.

*– దాసరి రాజేందర్*

www.eenadupratibha.net